స్థాపితము 1926 రిజిష్టరీ నెం 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 269 * హైద్రాబాదు 14—10—1963 సోమవారం * 4 పేజీలు 7 నయాపైసలు

102246

ఢిల్లీలో హైద్రాబాద్ ఆర్టిస్టుల చిత్రకళా ప్రదర్శన

హైదరాబాద్, అక్టో 13: ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ చిత్రకారులు శ్రీయుతులు పి.టి. రెడ్డి, సూర్యప్రకాశ్, వాసుదేవకపత్రాల్, మహ్మద్ జాకిర్, మహ్మద్ యాసిన్ నవంబర్ 1 వ తేదీనుండి న్యూఢిల్లీలో తమ పెయింటింగ్‌ల పదిరోజులపాటు ప్రదర్శిస్తారు. అఖిల భారత లలితకళా సంఘ ఆధ్వర్యం లో ఈ చిత్రకళ ప్రదర్శనం జరుగుతున్నది.

ఈ ఐదుగురు ఆర్టిస్టులు బొంబాయిలోని జహాంగీర్ ఆర్టుగ్యాలరీలో ఈనెల మొదటి తేదీ నుండి వారంరోజులు తమ చిత్రకళాఖండాల ప్రదర్శించారు.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

ఇండియా ప్రతిపాదనకు చైనా నిరాకరణ

సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకొనుట ఇండియాకే ఇష్టం లేదట

చైనా ప్రధాని చౌఎన్‌లే ఆరోపణలు

పెకింగ్, అక్టోబరు 13

ఇండియా—చైనా సరిహద్దు వివాదంపై అంతర్జాతీయ మధ్యవర్తిత్వాన్ని చైనా నిరాకరించడమే కాక తనకు వ్యతిరేకముగా ప్రచ్ఛన్న యుద్ధచర్యల దీర్ఘకాల ప్రాతిపదికపై కొనసాగించడానికి భారతదేశం కృతనిశ్చయమై అవసర సన్నాహాల చేసుకున్నదని చైనా ఆరోపించింది.

భారత ప్రభుత్వం సెప్టెంబర్ నెలలోను అంతకుముందు ఏప్రిల్ నెలలోను పెకింగ్‌కు ప్రవాసిన లేఖలందు ఈ మధ్యవర్తిత్వ ప్రతిపాదనను తనను దేసింది. ఈనెల 9 వ తేదీన పెకింగ్ ప్రభుత్వము ఈ ప్రతిపాదనను నిరాకరిస్తూ ప్రవాసిన లేఖ పెకింగ్ వార్తాపత్రికలలో మొదటి పేజీలందు ప్రకటింపబడటమే కాక ఆ పత్రికలు సంపాదకీయాల గూడా వ్రాశాయి.

కొలంబో రాజ్యాలు ఇండియా-చైనాసరిహద్దువివాదపరిష్కారానికి తమ్మీ కృషి చేయదలచి ఘనా అధ్యక్షులు నుక్రుమా ప్రకటించిన ఈ తరుణంలో చైనా ప్రకటనచేయడం చైనా ఈవివాదంపట్ల అవలంబిస్తున్న మొండి ధోరణిని మరొకమారు వ్యక్తంచేస్తున్నదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఇండియా-చైనా సరిహద్దు వివాదాన్ని హేగ్‌లోనిఅంతర్జాతీయన్యాయస్థానానికినివేదించాలని ప్రధానినెహ్రూ ఈపరకు చేసిన ప్రతిపాదనను చైనా నిరాకరించిన విషయం పత్రికా పాఠకులు ఎరుగుదురు. చైనా నాయకులు దీనిని మధ్యవర్తిత్వం ద్వారా కాక ప్రత్యక్ష సంప్రదింపుల ద్వారా ఉభయ పక్షాలుపరిష్కరించుకొనాలనివాదిస్తూ వచ్చారు. కొలంబో ప్రతిపాదనలపై గూడా ఇండియా-చైనాలు భిన్న వైఖరులు ప్రదర్శించాయి. భారతదేశం ఈ ప్రతిపాదనలపై ఎట్టి మినహాయింపులు లేకుండా ఆమోదిస్తే చైనా వానిలో కొన్ని మార్పులు జరుగాలని పట్టుబట్టింది.

పెకింగ్ ఆరోపణలు

చైనా ప్రజారిపబ్లిక్ ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వశాఖ పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయానికి పంపిన పత్రంలోని ప్రధానాంశాలు ఇవి:-

భారత సేనలు చైనా-సిక్కిం సరిహద్దులో నాథూలానుదాటి చైనా భూభాగంలోకి చొచ్చుకువచ్చి, చట్టవిరుద్ధంగా సైనిక నిర్మాణాలుసాగించినందుకు మూడో సారి తీవ్ర నిరసన తెలుపుతూ చైనా ప్రభుత్వం 1963 జూన్ 4వ తేదీన భారత ప్రభుత్వానికి ఒక పత్రం పంపింది. చైనా బలమైనవి, తిరుగలేనివి సాక్ష్యాధారాలు చూపినందున, భారతదేశం నాథూలాకు చుట్టుప్రక్కల సైనిక నిర్మాణాలు సాగించిందనీ, యీదువల్ల సిక్కిం, టిబెట్‌ల సరిహద్దుగుండా మామూలుగాసాగేవ్యాపారానికీ, రవాణాకూ అంతరాయం కలిగిందనీ భారత ప్రభుత్వం తన పత్రంలో ఒప్పుకోవలసి వచ్చింది.

అయినా, నాథూలావద్ద నిర్మించిన సైనిక కట్టడాలు "సరిహద్దుకు తన వైపున" [సిక్కిం వైపున] "భద్రత కోసం నిర్వహించిన రక్షణ నిర్మాణాలని భారత ప్రభుత్వ ప్రత్యుత్తరం చెప్పింది. ఈ అభియోగ పూర్తి గానిరాధారమైనది. 1691 నాటి చైనా-బ్రిటిషు ఒప్పందంలో పేర్కొన్న ప్రకారం, చైనా సిక్కింలమధ్య సరిహద్దు పర్వత శ్రేణి నానుకొని ఉన్నదనీ, ఆ ప్రాంతం ఒకే ఒక పర్వత శ్రేణిలో నాథూలావుందనీ చూడగానే దానిని గుర్తి చవచ్చునని, పొరబడ్డానికి అస్కారంలేదనీ భారత దేశమే ఒప్పుకొంది. నాథూలావద్ద భారతదేశం నిర్మించిన సైనిక కట్టడాలు యీ పర్వత శ్రేణికి అటువైపున వున్నాయనీ, ఆ కనుమకు చైనా వైపున వున్నవాలువరకూ విస్తరించాయన్నది స్పష్టమే అని సిక్కింవైపునే వున్నాయనీ "రక్షణ"కోసమే నిర్మించారనీ ఎలా భావించ వీలవుతుంది? భారతదేశపు దురాక్రమణ చర్యలు, కింది అంశాన్ని పరిశీలిస్తే మరీ బోధపడుతాయి. 1962 జూన్ 12 వ తేదీన అంటే, భారతదేశం పదాతిని పంపడానికి మూడురోజులు ముందుగా, దాదాపు 50 మంది భారత సైనికులు నాథూలాదాటారు. చైనా భూభాగంలో భారతదేశం చట్టవిరుద్ధంగా నిర్మించిన కొన్ని సైనిక కట్టడాలను, ఆ పొగమంచులో ఎవరికీ తెలియకుండా పడగొట్టింది. ఆ తరువాత, చైనా భూభాగంలోని తక్కిన కట్టడాలను భారత సైన్యం మరింత పటిష్టపరుచుకుంది. భారత సైన్యం ఎంత బహిరంగంగా దురాగతాలకు ఒడిగట్టిందో ఒక వైపున లేదులేద టూనే, ఆ ప్రాంతంలోనికి వచ్చి కుంటాడిష్టవేయడానికి భారత సైన్యం ఎలా ప్రయత్నిస్తోందో, దీనినిబట్టి ద్యోతకమవుతుంది. నాథూలాకుఅటువైపున చైనా భూభాగాన్ని ఆక్రమించుకున్నందుకు చైనా ప్రభుత్వం భారతదేశానికి మరోసారి నిరసన తెలుపుతోంది. చైనా భూభాగంలోని తన సైనిక కట్టడాలను భారతదేశం పడగొట్టాలనీ చైనా భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన తన సేనలను ఉపసంహరించుకోవాలనీ చైనా ప్రభుత్వం కోరుతోంది.

నాథులా ప్రాంతంలోని సరిహద్దు:

భారత సేనలతిక్రమించాయన్న ఆరోపణ అసత్యం, నిరాధారం

చైనాకు భారత విదేశ వ్యవహారాల శాఖ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టో 13

భారత సైన్యాలు నాథులా ప్రాంతంలోని అంతర్జాతీయ సరిహద్దును అతిక్రమించి చైనా ప్రాంతాన్ని ఆక్రమించుకున్నాయన్న ఆరోపణ అసత్యమైనదీ, నిరాధారమైనదనీ భారత ప్రభుత్వం పంపిన లేఖలో స్పష్ట పరచబడినది.

ఈ ప్రాంతంలోని అంతర్జాతీయ సరిహద్దు స్పష్టంగా నిర్వచించడం జరిగిందనీ అందరికి తెలిసినదనీ భారత రక్షణదళాలు అంతర్జాతీయ సరిహద్దుకు దూరంగా భారతదేశం వైపునే వున్నాయనీ దురుద్దేశ్యంతో కూడినట్టీ, నిరాధారమైనట్టీ ఈ ఆరోపణలను నమిష్టిగా విచారించాలని చైనాచేస్తున్న వాదాన్ని తిరస్కరించక తప్పదనీ భారత లేఖలో పేర్కొంటున్నది.

భారత సరిహద్దున సిక్కిం ప్రాంతములో ఉద్రిక్తతను తొలగించవలసిన అవసరాన్ని చైనా తన లేఖలో ప్రస్తావించింది. సిక్కిం ప్రాంతంలో ఉద్రిక్తతను పెంపొందించడానికి ప్రధానముగా వుద్దేశించిన తమలేఖలకు చైనా వెంటనే స్వస్తి చెప్పాలి.

సిక్కిం ప్రాంతంతోపాటు ఇండియా-చైనా సరిహద్దు పొడవునా ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించి సంఘర్షణలను కొనసాగించడమే చైనా ప్రధాన లక్ష్యమన్న విషయం అరు ఆలీన రాజ్యాలుచేసిన సిఫార్సులపట్ల చైనా ప్రదర్శించి వ్యతిరేక, దురాక్రమణ వైఖరి తెలిసిన వారందరూ గుర్తించారు.

1963 ఏప్రిల్ 3 వ తేదీన భారత ప్రభుత్వ లేఖలో సూచించిన విధానాల మేరకు శాంతియుత సంప్రతింపులు, చర్చలద్వారా ఇండియా-చైనా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి అభయపక్షాలు అంగీకారం నిమిత్తం ఉభయ ఆలీన రాజ్యాలు కొన్ని సిఫార్సులు చేశాయి.

భారత విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ యీ అవకాశాన్ని పురస్కరించుకొని అన్ని విషయాలను శ్రద్ధగా పరిశీలిస్తామని చైనా రాయబారి కార్యాలయానికి మరొకసారి హామీ యిస్తున్నదని భారత ప్రభుత్వం పంపిన లేఖలో పేర్కొనబడినది.

పెకింగ్‌లోని భారత దౌత్య ప్రతినిధి 1963 జూలై 31వ తేదీన చైనా ప్రభుత్వం అందచేసిన లేఖకు భారత విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 1963 సెప్టెంబరు 19న ఇలా సమాధాన మిచ్చినది.

చైనా భారత దేశాల ప్రధాన మంత్రులు 1960లో కలుసుకున్నప్పుడు, చైనా ప్రధాన మంత్రి చౌ ఎన్ లై విలేఖరుల గోష్ఠిలో ఒక విలేఖరి ప్రశ్నకు సమాధానముగా "సిక్కిం, భూటాన్‌లతో భారత దేశ సంబంధాలను చైనా గౌరవిస్తుంది" అని చెప్పారు.

అయినప్పటికీ, తదాది ఏదో ఒక సాకుతో సిక్కిం రక్షణా, విదేశ వ్యవహారాల బాధ్యతాభారతప్రభుత్వానిదే నన్న యథార్థవిషయాన్ని చైనాసవాలు చేస్తూనే వున్నది.

సిక్కిం విషయంలో అప్పటి భారత ప్రభుత్వం తరపున బ్రిటను, చైనాతో 1890లో కుదుర్చుకున్న ఒప్పందాన్ని కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం గుర్తించినదని 1960లో జరిగిన అధికార సంప్రతింపుల సందర్భంలో భారతదేశం పేర్కొన్నది.

ఈ ఒప్పందాన్ని ఉభయ పక్షాలు గుర్తించాయి. సిక్కిం, చైనాలోని టిబెట్ ప్రాంతాల సరిహద్దు ఆ ఒప్పందంలో నిర్దేశించడం జరిగింది. సిక్కిం విదేశ వ్యవహారాల నిర్వహణ బాధ్యత భారత ప్రభుత్వానిదేనని కూడా ఆ ఒప్పందంలో పేర్కొనడం జరిగింది.

ఈ రంగంలోని చైనా ప్రాంతంలోకి భారత సైనికులు చొచ్చుకువెళ్లారని నిరాధారమైన ఆరోపణలుచేస్తూ 1960 జూలై 2వ తేదీనుంచి చైనా అందచేసిన లేఖలలో జూలై 31వ లేఖ తాజా లేఖ లోగడ లేఖలలో వలెనే సిక్కిం భారత దేశాల ఒప్పందం చెల్లదన్న కుతర్కం యీ లేఖలో కూడ వున్నది.

చుంబీలోయలో చైనా దురాక్రమణ సన్నాహాలను కప్పిపుచ్చాలన్న దురుద్దేశ్యంతో పైకుతర్కాన్ని చైనా లేవదీసింది.

చుంబీలోయలోకి చైనా సైనికులు తండోపతండాలుగా వస్తున్నారు. స్థావరాలు, బారకాసుల నిర్మాణం పూర్తియింది.

నాథులా చుట్టు ప్రక్కల భారత దేశం సైనిక నిర్మాణాలను నెలకొల్పిన ఫలితంగా సిక్కిం, టిబెట్‌ల సరిహద్దు గుండా సాగే మామూలు వ్యాపారం, రాకపోకలకుఅంతరాయం కలిగిందని చైనా లేఖలో ప్రస్తావించడం జరిగింది.

చైనా-భారతదేశంపై 1962 అక్టోబరు-నవంబరులో తనకు కాసై భారీ దండయాత్రలు సాగించిన ఫలితంగానే ఆ ప్రాంతంలో మామూలు వాణిజ్యం, రాకపోకలకు ఆటంకాలు కలిగాయి. అందుకు పూర్తి బాధ్యత చైనాదే.

సిక్కిం రక్షణ బాధ్యత భారతప్రభుత్వానిదే అయినందున సరిహద్దులోని యీ ప్రాంతాన్ని చైనాదురాక్రమణ నుంచి రక్షించడానికి భారతదేశం సముచితమయిన చర్య తీసుకోవల్సి వచ్చింది.

భారత చైనా సరిహద్దు వివాదంపై సిరిమావో-నాసర్ చర్చలు

కైరో, అక్టో 13

సింహళ ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో బండారునాయకే ఈజిప్టు అధ్యక్షుడు గామల్ అబ్దుల్ నాసర్ గత రాత్రి తమ చర్చలను ఇక్కడ ప్రారంభించారు. రెండు గంటలపాటు సంభాషణలు కొనసాగించారు.

భారత-చైనా సరిహద్దువివాదంలో కలిగిన పరిణామాలను, దానిని శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించే విధానంపై ఈ ఉభయ నాయకులు చర్చించినట్లు ఈజిప్టు అధ్యక్ష సలహా మండలి ప్రెసిడెంటు శ్రీ అలీసాబరి తెలిపారు.

మధ్యప్రాచ్యం, ఆగ్నేయాసియాలోని పరిస్థితిని, బెల్‌గ్రేడ్ సమావేశాన్ని పురస్కరించుకొని అలీన విధానపై కూడా వారు చర్చించినట్లు సాబ్రీ వెల్లడించారు.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ తరపున అలీ సాబ్రీ, మరో మంత్రి, విదేశాంగ డిప్యూటీ మంత్రి ఉన్నారు. సింహళం తరపున కైరోలోని సింహళ రాయబారి, విదేశ వ్యవహారాల కార్యదర్శి మరియు సిరిమావో కార్యదర్శి కూడా ఉన్నారు.

వచ్చేవారమే వియత్‌నాంకు సమితి బృందం పయనం

ఐక్యరాజ్యసమితి, అక్టో 13

దక్షిణ వియత్నాంలోని బౌద్ధుల పరిస్థితిని పరిశీలించడానికి నియమింపబడిన జనరల్ అసెంబ్లీ కమిటీ వచ్చే వారం మధ్యభాగంలో ఇక్కడినుండి బయలుదేరి వెళ్ళుతారు. అయితే ఈ కమిటీకి ఆర్థికముగా ఎవరు సహాయపడేదీ ఇంకా నిర్ణయంకాలేదు. ఐక్యరాజ్య సమితి, సైగాన్ ప్రభుత్వం సమష్టిగా 36600 డాలర్లు వ్యయము భరించగలదని భావిస్తున్నారు.

గోవాలో ఎన్నికలు

పాంజిమ్, అక్టో 13

గోవా డామన్ డయ్యూలలోని రెండు పార్లమెంటరీ మరియు ముప్పది అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయుటకు కాంగ్రెసుటికెట్లుకై దాదాపు నూరు మంది అప్లయిచేశారు. కాంగ్రెసు ప్రధానకార్యదర్శి కె.కె.షా ఈ సమాచారాన్ని తెలిపారు.

బ్రిటన్‌లో శ్రీ పి. ఎమ్. రెడ్డి పర్యటన

లండన్, అక్టో 13

బ్రిటిష్ విమానాల పరిశ్రమలో ఆధునిక పద్ధతులను పరిశీలించి, విమానాల ఇంజన్‌ల నిర్మాణంలో మంతనాలు జరిపేందుకు బెంగుళూరులోని హిందుస్థాన్ ఎయిర్‌క్రాఫ్టు లిమిటెడ్ జనరల్ మేనేజరు శ్రీ పి. ఎమ్. రెడ్డి బ్రిటన్‌లో మూడు వారములు పర్యటించుతున్నారు.

అనుమతి పద్ధతిలో బ్రిస్టల్ సిడ్డలీ ఆర్పెయస్ ఇంజన్‌లను హిందుస్థాన్ ఎయిర్‌క్రాఫ్టు సంస్థ తయారు చేస్తున్న సంగతి తెలిసినదే. భారత వైమానిక దళం కోసం ఆర్నియస్ ఇంజన్‌ను అమర్చిన హాకర్ నిడ్డలీ నాటి ఫైటర్ విమానాలను కూడా బెంగుళూరు సంస్థ తయారు చేస్తున్నది. బ్రిటన్‌లో పర్యటన తరువాత అమెరికాకు వెళుతారు శ్రీ రెడ్డి.

దుర్గాపూర్ ఉక్కు కర్మాగార విస్తరణ

లండన్, అక్టో 13

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారము ఉత్పత్తి శక్తిని సాలీగా ఒక మిలియన్ టన్నుల నుండి 16 లక్షల టన్నులకు పెంచుటకై 20 లక్షల స్టెర్లింగ్ విలువగల అర్డరు తమకు లభించినటుల వెల్‌మస్‌స్మిత్ ఒవెన్ ఇంజనీరింగ్ కార్పొరేషన్ ప్రకటించింది.

మొరాకో-అల్జీరియా సరిహద్దు వివాదం

అల్జీర్సు, అక్టో 13

కాబ్లె తిరుగుబాటుదారులపై ప్రభుత్వ బలాలు పూర్తి విజయాన్ని సాధించాయని అల్జీరియా ప్రభుత్వం మొరాకోతోగల సరిహద్దు వివాదాన్ని చర్చించడానికి సిద్ధంగా ఉన్నదని ప్రెసిడెంటు బెన్ బెలా ప్రకటించారు.

కడెంప్రాజెక్టుక్రింద వ్యవసాయ భూముల అభివృద్ధి

ముఖ్యమంత్రి వద్దకు రాయబారం

హైద్రాబాద్, అక్టో 13

సి. మాధవ రెడ్డి ఎం. ఎల్. ఎ. నాయకత్వంలో దాదాపు 70 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్యమంత్రిని కలసి కడెంప్రాజెక్టు క్రింద భూమిని అభివృద్ధి పరచడం, వ్యవసాయానికై నీరును ఉపయోగించడము చాలా మందకొడిగా సాగుతున్నదని విమర్శించారు.

కడెం ప్రాజెక్టు మరమ్మత్తు పూర్తయి ఇప్పుడు 40 వేల యెకరాలకు నీరు వదలబడుతున్నది. కాని వివిధ కారణాలవల్ల ఈనీరు 15 వేల ఎకరాలకే వాడుకోబడుతున్నది. ఖుష్కిభూముల తరి భూములుగా మార్చడానికి కనీసం ఎకరానికి రు. 200 కావాలి. ఈ భూముల అభివృద్ధికై ప్రభుత్వము ఋణాలు ఇవ్వాలని వీరు కోరారు.

కరకల్లు గ్రామంలో పోలీస్ సిబ్బంది

హైద్రాబాద్, అక్టోబర్ 13

కడప జిల్లా కలకల్లు గ్రామంలో ప్రత్యేక పోలీస్ సిబ్బందిని మరో ఆరు నెలలకై ఉంచుటకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

టూరిస్టు సంస్థలను పటిష్ఠం చేయాలి

సైనికాల్, అక్టో 13

రాష్ట్ర ప్రభుత్వాలు తమ టూరిస్టు సంస్థలను పటిష్ఠం చేయాలనీ యాత్రికులుఉపయోగించేటూరిస్టు బంగ్లాలను, ఇతర భవనాల నిర్వహణకు ఒక ఏకైకస్థాయిని ఏర్పాటు చేయాలనీ టూరిస్టు అభివృద్ధి మండలి సిఫారసు చేసింది.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో టూరిజానికి సంబంధించి జరిగిన అభివృద్ధిని ఈ సమావేశం సమీక్షించినది.

టూరిస్టు బంగ్లాలు, క్యాంటిన్‌లు, స్థానిక రవాణా సౌకర్యాలవంటి పథకాల నిర్మాణంలో అభివృద్ధి చురుకుగా జరుగడంలేదనీ ఈ సమావేశము అభిప్రాయపడింది.

చౌఎన్‌లే ప్రకటన

ఇండియా-చైనా సరిహద్దు వివాదంపై ప్రధాని నెహ్రూతో సంప్రదింపులకు తాము ఢిల్లీ వెళ్ళడానికి సిద్ధమేనని చైనా ప్రధాని చౌఎన్‌లే ప్రకటించారు.

రాయిటర్స్ జనరల్ మేనేజర్ గెరాల్డులాంగ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇండియాతో చైనా సంబంధాలగూర్చి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఇండియా-చైనాలు ఏస్థాయిలో చైనా సంప్రదింపుల ప్రారంభించవచ్చని, ఈ సంప్రదింపులకై ఎట్టి ముందుషరతులు ఉండగూడదన్నారు.

ప్రధాని నెహ్రూకు పెకింగ్ రావడానికి పిలుపులేకుంటే తాము ఢిల్లీవెళ్ళడానికి సిద్ధమేనన్నారు చౌఎన్‌లే. తాము తమ ప్రతిపాదనను ఉపసంహరించుకునేది లేదన్నారు.

తాము తీసుకున్న చర్యలవల్ల ఇండియా-చైనా సరిహద్దు ఉద్రిక్తస్థితి కొంత సడలిందన్నారు వీరు. పూర్వం గూడా తాము కవ్వింపు చర్యలు సాగించలేదని ఇక ముందు గూడా సాగింపబోమన్నారు. మా వాస్తవాధీన ప్రాంతంలో భారత సైనికులు ప్రవేశించనిది పరిస్థితి తీవ్రం కాబోదని అన్నారు.

చైనా సరిహద్దులలో సైన్యాన్ని కేంద్రీకరిస్తున్నదని చైనా భారత వాయు పరిధినిఉల్లంఘిస్తున్నదని న్యూఢిల్లీనుండి వార్తలు వస్తున్నాయని ప్రశ్నించగా అవన్నీ నిరాధారమైనవని, కల్పనలని చౌఎన్‌లే అన్నారు. సరిహద్దు వివాదంలో ఇండియా ప్రవర్తనయునైటెడ్ స్టేట్సుకు ప్రయోజనకారిగా ఉన్నదనారు వీరు.

కోతి మూత్ర పిండం

న్యూ ఆర్లీన్స్ అక్టోబరు 13

మూడురోజుల క్రితం శస్త్రచికిత్స ద్వారా కోతి మూత్రపిండం ఒక యువతికి అమర్చబడినది. ఈ మూత్ర పిండం సాధారణ మానవ మూత్రపిండంకన్నా నాల్గురెట్లు బాగా పనిచేస్తున్నది. కోతి మూత్రపిండాన్ని అమర్చడంవల్ల శరీర తత్వంలో ఎట్టిమార్పుసంభవించలేదు.

లాంచి మునిగి 15 మంది మృతి

డక్కా, అక్టో 13

ఖుల్నాపట్టణానికి దక్షిణముగాపదిహేనుమైళ్ళ దూరంలో ఖాల్నావద్ద రేవులో ఒకస్టీమ్‌లాంచ్ మరోదానితో గ్రుద్దుకొని పదిహేను మంది చనిపోయారు. ఈ లాంచిలో 150 మంది ప్రమాణీకులున్నారట.

సుకర్నోబొమ్మకు దహనక్రియలు

పెకింగ్, అక్టోబర్ 13

ఇక్కడ జరిగిన 50 వేల ప్రజల ర్యాలీలో ఇండోనీషియా అధ్యక్షుని బొమ్మ తగులపెట్టబడినది. సుకర్నో నశించాలి అనేనినాదాలు చేయబడినవి. మొదలు సుకర్నోబొమ్మను వీధులందు శవ ఊరేగింపు తీశారు.

సాంఘిక వ్యవస్థలో అభివృద్ధికర మార్పులు

గద్దె దిగిన కాంగ్రెసు నాయకులు ఆలోచిస్తున్నారని శ్రీజగజీవన్‌రామ్

న్యూఢిల్లీ, అక్టోబరు 13

మంత్రి పదవులను వదలి బయటికి వచ్చిన కాంగ్రెసు నాయకులు దేశంలోని సాంఘిక వ్యవస్థను మార్చే విషయమై ఆలోచిస్తున్నారని రవాణా కమ్యూనికేషన్లు మాజీ మంత్రి జగజీవన్‌రామ్ ఇక్కడ సర్వెంట్స్ ఆఫ్ పీపుల్స్ సొసైటీ సమావేశంలో ప్రసంగిస్తూ తెలిపారు.

ప్రభుత్వంలో పనులు త్వరగా జరిగేలా, వనీతి పద్ధతులు నిర్మూలింపబడేలా చూడవలసిన అవసరం చాలా ఉన్నదని అప్పుడే సంఘ వ్యవస్థలో అభివృద్ధికరమైన మార్పులతేవడం జరుగగలదని జగజీవన్‌రామ్ అభిప్రాయపడినారు. సంఘంలో ఆయా వ్యక్తుల స్థానాన్ని నిర్ణయించడానికి డబ్బు ప్రధానప్రాతిపదికకాదు. అక్రమ పద్ధతులద్వారా ధనాన్ని గడించే అవకాశాలు ఉండరాదు, పౌష్టికాలను ఆహారపదార్థాలను కల్తీచేసేవారు శిక్షింపబడాలి. అప్పుడే సమాజం బాగుపడుతుంది. అని చెప్పారు వీరు. సాంఘిక వ్యవస్థలో మార్పుల తేవడానికి ప్రజల భావనలో మొదలు మార్చురావాలి. కొందరి లాభంకొరకు అధిక సంఖ్యాలు పీడింపబడటం తగదు. ప్రజలు ధరల పెరుగుదలకు ఆందోళన పడరాదని ప్రభుత్వం ధరల పెరుగుదలను అరికట్టడానికి సదాకృషిచేస్తూ ఉండగలదని, ఐతే వేతనాల పెరుగుదల ధరల పెరుగుదల ఎప్పుడూ జరుగుతూనే ఉంటుందని పొదుపు పద్ధతులద్వారా అనవసర వ్యయాన్ని సాధారణ ప్రజానీకం తగ్గించుకోవాలని శ్రీ జగజీవన్‌రామ్ కోరారు.

రేపాలలో ఆరుబయట రంగస్థల వేదిక

పరిషత్ అధ్యక్షుల వాగ్దానం

రేపాల, అక్టో 13

ఉమ్మడి నల్గొండజిల్లా హుజూర్‌నగర్ తాలూకా రేపాల గ్రామంలో "తోడునీడ" నాటక ప్రదర్శన జర్గింది. గత దశాబ్దంనుండి, గ్రామవెలుగునాట్య మండలి ఉచిత ప్రదర్శనలిస్తూ ప్రజలకు వినోద వికాసాలనంద జేస్తున్న కృషిని గుర్తిస్తూ రేపాలలో పరిషత్ పక్షాన ఆరుబయట రంగస్థల నిర్మాణానికై పైకాన్ని మంజూరు చేస్తామని పరిషత్ అధ్యక్షులు వాగ్దానం చేశారు. దీని కయ్యే నాల్గువవంతు ఖర్చును తాము భరించగలమని పరిగణా ప్రజానాయకులు శ్రీ నల్లపాటి వెంకటాచార్య ప్రకటించారు.

నరసింహుల గూడెం ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవ సభ సందర్భంలో ఈ నాటిక ప్రదర్శన ఇవ్వడం జర్గింది.

ఈ సభకు శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జి.యస్.రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

శాసన సభ్యుడు శ్రీ ఎ. వాసుదేవరావు, మునగాల పరగణా సెంట్రల్ విద్యా కమిటీ అధ్యక్షుడు శ్రీ నల్లపాటి నడిగూడెం విశాల పరపతిసంఘాధ్యక్షుడు శ్రీ బి. పాపిరెడ్డి రేపాల పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ సుంకర లక్ష్మీనరసయ్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ నూరిసర్వేశ్వరశర్మ ఈ సందర్భములో మాట్లాడారు. సభకు చుట్టుప్రక్కల నుండి వేలాది ప్రజలు వచ్చారు.

కేరళ కాంగ్రెస్ వ్యవహారాలు

త్రివేండమ్, అక్టో 13

ఈనెల 26 వ తేదీన రెండు రోజుల మకాంపై కామరాజ్ మరియు లాల్ బహద్దూర్ శాస్త్రి కేరళ వస్తారు. కేరళ కాంగ్రెస్ సంస్థ మరియు లెజిస్లేచర్ పార్టీ విభాగాల మధ్య గల విభేదాల విచారణకు వీరిరువురు వస్తున్నారు.

లైసెన్సులేని తుపాకి పట్టుబడి

(గోలకొండపత్రిక విలేఖరి)

జోగిపేట, అక్టోబర్ 13

అందోలు తాలూకా దేవుమూరు గ్రామానికి చెందిన పట్వారి ఇంటిలో యీ నెల 28వ తేదీన అల్లాదుర్గం టానాకు చెందిన పోలీసులు గాలించి లైసెన్సు పొందక అక్రమంగా వుంచుకున్న ఒక తుపాకిని (బర్మూర్) పట్టుకొని పంచనామచేసిన స్వాధీనపర్చుకున్నారు. వీరి ఇంటిలో తుపాకి వున్నట్లు పోలీసుకు రహస్యముగా అందిన సమాచారముపై అచూకి తెలుసుకొని అనుమానించి యీ నెల 4వ జోగిపేట మెజిస్ట్రేటునుండి యింటిలో వెళ్ళి గాలించుటకు అనుమతిపొందినారట. శ్రీ విశ్వనాథరావును జమానతుమీద వదిలినట్లు తెలుస్తున్నది. శ్రీ విశ్వనాథరావు అందోలు తాలూకా కాంగ్రెసు వర్గాలలో ప్రస్తుత ఎం. ఎల్. ఏ. శ్రీమతి ఎస్.ఎల్.దేవి వర్గానికి చెందిన వారని తెలుస్తున్నది. ఇట్టి విషయములో సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ అల్తాఫుహుస్సేన్ పట్టుదలతో తమ ఉద్యోగధర్మాన్ని నిలబెట్టుకున్నారని ప్రజలు అంటున్నారు.

దీపావళి ముందు అమ్మకం

అన్ని విధములైన ధరలలో గొప్ప తగ్గింపు

పండుగలకు మీకు నచ్చినవి కొనుటకు సదవకాశం

విమోహన ఆకర్షణలు:

అందమైన రంగులలో ముడిసిల్క్ ప్లెయిన్ మరియు గళ్ల చీరెలు

ఫ్యాషన్స్

పార్కులేన్ ఫోన్: 72258 సికింద్రాబాద్ (A.A)

కథానిక:

ఎ - దు - రి - త

విజయ్!

నా దగ్గర నుండి ఉత్తరం వస్తుందని భావించి ఉండవు. పరిస్థితుల వొత్తిడివల్ల వ్రాయక తప్పింది కాదు. నా జీవితం నీచేతుల్లో ఉందనటానికి యెంతో సిగ్గుపడుతున్నాను విజయ్.... ఒకప్పుడు నీమాటల్ని తోసిపుచ్చి, నా మనోవాంఛలు తీరేలా ప్రవర్తించిన నేను యిలా వ్రాయడం నీకు ఆశ్చర్యాన్ని, కోపాన్ని తెప్పించవచ్చు. అయినా నీ మనసు నాకు తెలుసు - స్నేహితుని ఆక్రందన నీ వరకూ వచ్చి వెనుతిరగదు. ఆ ధైర్యంతోనే వ్రాస్తున్నాను.

దయచేసి ఒక "వంద" ఈ క్రింది చిరునామాకు పంపు.

జాని ....

పూర్తయిన ఉత్తరాన్ని అలాగే పట్టుకొని స్థాణువులా కూర్చుని పోయాను. యెక్కడో దూరాన కూసిన కోకిల కంఠం సన్నగా, జాలిగా, బాధగా వినిపించింది.

నేను తేరుకునేందుకు అయిదునిముషాలు పట్టింది. మరోసారి ఉత్తరాన్ని ఆమూలాగ్రంగా చదివాను.

అవే అక్షరాలు, అయినా, ఈసారి మరింత దీనముగా కనిపించాయి.

అటేవాత ఈసారిసముద్రపుటలలా కనిపించింది.

అదే వాతావరణం, మరింత భీకరముగా మారింది. అంబువాహనాలు గగనాన్నంతా కప్పివేసి భూమండలాన్ని చీకటి తెరలతో నింపుతున్నాయి. మధ్య - మధ్య కాని, కాస్త వెలుగునువర్షాదించగలుగుతున్నాయి మెరుపులు. ఎక్కడో కొండల్లో పడే పిడుగులు ప్రపంచాన్నే అదరగొడుతున్నట్లున్నాయి.

అప్పటికే పార్కంతా ఖాళీ అయిపోయింది.

పరిస్థితి గమనించి నేనూ లేచాను. తుంపరలు మొదలయాయి. గబగబా నడక సాగించాను.

ఇంటికి చేరే సరికి శ్రీమతి, నాకొరకు ఎదురుచూస్తూ నిలుచొంది.

నన్ను చూచి సహజలావణ్యముతో "అయ్యో! పూర్తిగా తడిసిపోయారే- అవులే వట్టల్లో బాగోలేదు" అంటూ టవల్ అందించింది.

మౌనంగా దాన్నందుకుని తల ఒళ్లు తుడుచుకొన్నాను

"ఉండండి. వేడిగా టీ తెస్తాను" ఆమె లోపలికెళ్ళి పోయింది. గోడగడియారం యెనిమిది గంటలుకొట్టి ఊరుకొంది.

సెగలు కక్కే "టీ" అయిదు నిముషాల్లో తయారయింది.

"అదేమిటండి, ఇంకా డ్రస్ మార్చుకోలా?" ఆశ్చర్యంగా నావంక చూచింది శ్రీమతి.

"ఇదిగో.... మార్చుకుంటా"అంటూ లోనికెళ్ళాను నేను. పంచె, బనియన్ మీద తిరిగొచ్చిన నన్ను చూచి పక్కుమని నవ్వింది ఆమె.

"ఎందుకా నవ్వు" నాకు తెలియకుండానే కంఠం కఠినరసాన్నొలకబోసింది.

"కాళ్లకి మూ ...."

క్రిందికి చూచాను. తుంపరతో తడిసిన బూట్లు నన్ను వెక్కిరించాయి. గబగబా వాటిని విప్పేసి అవతల గిరాటు వేశాను.

"ఏమండి ... యెందుకింత పరధ్యానముగాఉన్నారివాళ్ళ" నాప్రక్కనే కూర్చుంటూ అంది. ఆమె పలుకులు వాకెందుకో బాధనందించాయి. అపలుకుల్లో అమాయకత్వం ఉట్టి పడింది.

"చెబుతాను లక్ష్మి .... అంతా చెబుతాను..." అన్నాను, నేను లాలనగా.

+ × + × +

కంచి కామకోటి పీఠాధిపతి శంకరాచార్యుల వారితో మద్రాసులోని అమెరికన్ కాన్సుల్ జనరల్ డాక్టర్ ఆల్బర్టు బి. ఫ్రాంక్లిన్‌తో సంభాషిస్తున్నప్పటి చిత్రం.

రాంసాగర్

శ్యామల మాధురి అక్కయ్య. అందమైన ముఖం. పెళ్ళయి సంవత్సరం దాటలేదు. ఆమె ఎంతఅందగత్తో ఆమె భర్త అంత అందవిహీనుడు. సూపర్ వైజింగ్ చేసేవాడు. వారంలో ఒకటి, రెండు రోజులుమాత్రమేఇంట్లో ఉండేవాడు తక్కిన కాలమంతా టూరుపై వెళ్ళేవాడు.

వాళ్ళింటెదురుగా ఒక ఆఫీసర్ వుండేవాడు. యెతో జాలిగుండె అతనిది.

భార్య పోయి ఏడేళ్ళయింది. ఆ ఏడేళ్ళనుంచి అతడు వంటరిగా డే. ఆయనింట్లోనే ఆపని, ఈపని చేస్తూ ఆయన లేనప్పుడు ఆ యింటికి కాపలాగా ఉంటూ బతికేవాడు "జాని". జాని అంతస్తు చిన్నదైనా, హృదయం మటుకు విశాలమైంది. నా కొరకు ప్రాణాలు సహితం అర్పించే శక్తివంతమైన స్నేహం అతనిది.

ఎప్పుడూ గంభీరంగావుండే అతని ముఖవర్చస్సు ఈమధ్య కొంత గంభీరాన్ని కోల్పోయింది. దానికికారణం శ్యామల, మాధురి అని గమనించాను.

వచ్చినకొత్తలో చిరునవ్వులతోటి మొదలైంది వాళ్ళస్నేహం. ఆ తరువాత మాటలు....రాకపోకలుకూడా అంతామారాయి. ప్రస్తుతంఘోరమైన వాతావరణం మాత్రం వారిమధ్య మిగిలింది.

జాని ఇరవైలుగ్గంటలూ వాళ్ళింటోనే ఉండటంవరకొచ్చింది.

జాని భోంచేస్తేనే వాళ్ళు భోంచేసేవారు. జాని ఆనందంగాఉంటేనే వాళ్లు ఆనందంగా ఉండేవాళ్లు. జానిలేకుండా వాళ్ళు సినిమాలకి. షికార్లకి వెళ్ళేవారు కాదు.

ఇదంతాచూచి బస్తీవాళ్ళంతా నోర్లు నొక్కుకున్నారు.

అతన్నిచూచి చిదరించుకునేవారి వైపు ఓ చిరునవ్వు విసిరేవాడు. నాకాశ్చర్యాన్ని కలిగించిందల్లా అదొక్కటే.

ఎన్నోసార్లు జానికి చెప్పిచూశాను. పరువు దక్కించుకోమన్నాను, వాళ్లని మరచిపోయి జీవితాన్ని ఒకేమార్గములో నడిపించుకోమన్నాను. అన్నీ తోసిపుచ్చాడు.

చెప్పి చెప్పి విసుగేసేవరకొచ్చింది, నాగతి. ఇక వూరుకోవడమే విధిగా మారింది. నోరు మూసుకోగలను.... కాని....? కళ్ళు, చెవులేలా మూసుకోవడము... ? అన్నీచూస్తూ, వింటూఉండవలసిందేనా....!?

రాను-రాను వాళ్ళ పరిస్థితి మరీ దిగజారిపోయింది. "ఈ సంగతంతా శ్యామల భర్తకి తెలిస్తే అమెగతేమవుతుంది." అన్నభయం నన్నావరించింది. వీళ్ళ చేష్టలన్నీ చూస్తుంటే నాకు పిచ్చెక్కుతుందేమో ననిపించసాగింది. అందుకే మాధురి డాక్టరుని పిలుచుకు రమ్మంటే అలామాటాడాను. ఆమె నన్ను అన్నమాటలు నాకళ్ళు తెరిపించాయి. వెంటనే గబగబా డాక్టరింటికి పరుగెత్తాను.

మామూలుగా రోజులు దొర్లాయి.

ఒకరోజు జానిముఖం కళాహీనంగా ఉండటం గమనించి ప్రశ్నించాను- "ఏమిటిజాని.... ఇవాళఅదోలాఉన్నా" వని.

నిట్టూరుస్తూ "ఏమీలేదు విజయ్! కాస్త బద్ధకంగాఉంది - అంతే"అన్నాడతడు.

"వొంట్లో బాగాలేదా?" అతని ముఖంలోకి పరీక్షగా చూశాను.

"అబ్బే! అదేమికాదు-చెప్పానుగా బద్ధకంగాఉందని,"

"నాకుతెలుసు-" "నువ్వేదో దాస్తున్నావు-" అనబోయానునేను.

"మరెందుకడుగుతున్నావు? నన్నేడిపించడానికా- వేళాన చేయడానికా-"

అదేమిటి జాని అలా మాట్లాడుతున్నావు....?" ఆశ్చర్యపోయాను నేను.

"మరిలేకపోతే-ఆ సూపర్ వైజరుకి ట్రాన్స్‌ఫర్ అయిందని తెలిసికూడా నన్నేడిపించడాని కెందుకలా ప్రశ్నిస్తావ్...." గంభీరంగా పలికాడా మాటలు.

నాకు ఆశ్చర్యంతోపాటు ఆనందమూ కలిగింది. శ్యామల వాళ్లు ఇక్కడినుంచి తరలిపోతున్నారన్న మాట. అంటే భగవంతుడు వారిపై దయదలిచాడు. బండారం బయటపడకుండానే వేరు చేస్తున్నాడు. నా నెత్తిపైనుంచి టబండ దింపినట్టయింది. మనసు కాస్త తేలికపడింది. ఇక నాకు భయపడవలసిన అవసరంలేకపోయింది.

కాని....

మనమొకటి తలిస్తే, విధి మరొకటి చేస్తుంది.

ప్రపంచములోని మానవులంతా నిరాశావలయాలను సృష్టించుకుని,జీవితముపై విరక్తి కలిగేలా చేసుకోటానికి కారణ అదే. సంతోష అవధుల వరకూ ఎంతో ఆశతో రప్పించుకుని ఒక్కసారే వెనక్కి నెట్టే నైజము ఈ విధికి ఫరిపాటే. మానవుడు అనుకున్నవన్నీ నెరవేరితే జయింపరాని మృత్యువును సహితం జయిస్తాడేమోనన్న భయం ఉండివుంటుంది విధికి.

శ్యామల వాళ్ళు, వెళ్ళిన రెండు రోజులకుగాని నాకీసంగతితెలియలేదు. జాని కనపడక పోయేసరికి అనుమానం వేసి "ఎంక్వైరి" చేస్తే తెలిసింది.

జాని హైదాబాదుకు శ్యామల వాళ్ళువెళ్ళిన బస్సులోనే వెళ్ళిపోయాడని. నా కాళ్ళక్రింది భూమి కృంగినట్టయింది. అంతా అగమ్యగోచరంగా కనబడింది. జాని యింత తెగిస్తాడని కలలో సహితం భావించలేదు నేను. ఇప్పుడతని కక్కడ జీవనాధారము? "ఓ", అంటే "న" రానివాడు ఆ మహాపట్టణాల్లో ఎలా బతకగలడు-అన్న భావనవొచ్చేసరికి ఇదేదో కీడుకే జరిగిందనుకున్నాను. ఊరుకున్నాను....

కాలగర్భంలో రెండుసంవత్సరాలు కలసిపోయాయి. నేను జానీ వాళ్ళని పూర్తిగా మరచిపోయాను. నాజీవితం పూర్తిగామారి ఒంటరితనాన్ని (అంటె జానిలాటి స్నేహితులను మరి చేరనివ్వకుండా, అలవాటు పడిపోయింది.

ఇంతలో నాకు ట్రాన్స్‌ఫర్ ఆర్డర్సు వచ్చాయి. హైదాబాదుకు ట్రాన్స్‌ఫర్ అయ్యాను-అక్కడికెళ్ళి మామూలుగా ఉద్యోగంలో చేరాను.

ఆరోజు ఆదివారం జంటనగరాలు మరీ హడావుడిగా వున్నాయి. సెలవు రోజులో టాంక్‌బండ్ (హుసేన్‌సాగరు)పై అలాతిరిగి రావడం హైద్రాబాదు ప్రజలకు ఒకసరదా. సాయంకాలము నాలుగు కాగానే టాంక్‌బండ్ అంతా హడావుడిగాఉంటుంది. ఆరోజు నేనూ వెళ్లానక్కడికి.

ఒకసిమెంటు బెంచిపై కూర్చుని సముద్రాన్ని జ్ఞప్తికితెచ్చె హుసేన్ సాగర్ నీటిలోకి చూస్తున్నాను.

"సార్!బలూణీలు కావాలా?"

నేను వెనుదిరిగాను.

స్తంభించి పోయాను. నిజం....

నా ముఖం చూచిన ఆబటాణివాడు ఉలిక్కి పడ్డాడు.

నా నోటి నుండి అప్రయత్నంగా "జాని....!!!" అన్నపదం వెలువడింది. అంతే....

చటుక్కున జనసమ్మర్దంలోకిదూరి రోడ్డు దాటేశాడు జాని.

"జాని" అంటూ వెనుక నేవెళ్లాను. కాని రోడ్డుమీద కార్లు, సైకిళ్లు నన్ను ఒక వళాన దాటనిచ్చాయి కాదు. నేనటువెళ్ళే సరికి సమయం దాటిపోయింది. జాని అదృశ్యమయ్యాడు.

× × ×

ఆ నాటి నుంచి ఈ నాటి వరకు జాని నాకంటికి కనుపించలేదు. ఆసంఘటన జరిగి అప్పుడే ఏడెన్నళ్లయింది. మళ్ళీ కనుపించని జాని ఈనాడు ఈవిధముగా ఉత్తర రూపంలో కనుపించాడు.... ఆయాసంతో ఆగానునేను.

లక్ష్మి అలాగే కళ్ళప్పగించి చూస్తూంది.

"లక్ష్మి....!" గంభీరంగా పలికాను నేను.

"ఉఁ....".

"ఏమ్టావు?".

"పొద్దున్నే పోస్టాఫీసుకెళ్ళండి"

నామనసు సంతోషంతో నిండిపోయింది. "అలాగే...."అంటూపక్కపై మేను వాల్చాను.

× × ×

గోడగడియారంపదకొండుగంటలు కొట్టి ఊరుకుంది.

ఆ రాత్రంతా ప్రతిగంటా లెక్కపెడుతూనే ఉన్నాను.

జానీకి డబ్బుపంపించి అప్పుడే నెలకావొచ్చింది.

ఓ రోజు ఆఫీసు నుండి తిరిగొచ్చిన నా చేతికో కవరు అందిచ్చింది లక్ష్మి. నా అడ్రసుకేవచ్చింది ఆ కవరు.

గబగబా విప్పి లోపలి కాగితం తీశాను. పొడవుగా ఉందా లెటర్. సావధానంగా కూర్చుని చదువుకోడం మొదలెట్టాను.

విజయ్ బాబు!

ఇక్కడ మహా ఘోరం జరిగింది. వ్రాయటానికి చేతులు రావటంలేదు. జాని చివరిదశలో మీరుఅందుకు టూరు కదాఅని ఎడ్రస్ ఇచ్చి ఉత్తరం వ్రాయమన్నాడు కాని.... కాని జీవితములో ముఖ్యులు, హితబోధకులైన మిమ్ముల్ని కలవలేక పోయాడు. జానిపోయాడంటే ఎంతో అదృష్టవంతుడు. కాని పోయేముందు అతనువడ్డ బాధమటుకు చెప్పరానిది విజయబాబు .... పగవాడికయినా అటువంటి బాధ రావాలని మనం కోరుకోం.

ఆ రోజు రాత్రి ఉరుములు, మెరుపులతో హోరున వర్షం మొదలయింది. వర్షపు తీవ్రత హెచ్చుతూంటే నా గుండె లెందుకో అదరసాగాయి మా యింటికి కాస్తదూరంలోనే జాని ఒక రూము తీసుకొని ఉంటున్నాడు. బటానీలు అమ్ముకునే జాని రెండుకాళ్ళూ పడిపోవటం వలన అమ్ముకోలేక మీకు డబ్బు పంపమని వ్రాశాడు. ఆ డబ్బుతోనే అతనికి మందులు, మాకులు తెప్పించి ఇచ్చేవారము. జాని మూలుగులు సన్నగా నా వరకూ వినిపించసాగాయి. ఇంటి ముందేదో కుక్క గట్టిగా గొంతెత్తి ఏడవసాగింది.

నాకు భయం అధికమైంది. ఇంట్లో ఒక్కదాన్నే. అక్కయ్య యేదని అడగగలరు, మూడురోజులుగా ఆమె జాని రూములోనే పడుకొని అతనికి ఉపచర్యలు చేయసాగింది.

చేతుల్లో గుండెలు పెట్టుకుని పడుకున్న నాకు దబదబ తలుపులుబాదిన శబ్దం వినిపించింది. ఇంతరాత్రి వేళ ఎవరై ఉంటారా అనివెళ్ళవణుకుతున్న చేతులతో గొళ్ళెం తీశాను.గాలివోరుకి తలుపులవే తెరుచుకున్నాయి.

నిలువునా అదిరి పోయాను.

ఎదురుగా నిలబడి వున్నాడు బావ. అంటె శ్యామలక్క భర్త

"ఏం మాధురి ఇంకా పడుకోలా" అంటూలోపలి కొచ్చాడు నేనుతలుపు దగ్గరలాగే నిలబడి పోయాను.

"అలానిలబడ్డావేం మాధురీ.... వొంట్లో బాగోలేదా? మీ అక్క యేదీ.....??"

"ఇంట్లోలేదు" నా సమాధానానికి నాకే ఆశ్చర్యం వేసింది.

"ఆఁ.... ఇంట్లోలేదా? ఎక్కడికెళ్ళింది??" రెట్టిస్తూ అడిగాడాయన.

"కీ" ఇచ్చిన బొమ్మలా చెప్పాను. ఆయన కోపంతో నిలువునా వణికిపోయాడు. బుసలుకొడుతూ బయటికి పరుగెత్తాడు. నేను బోరున ఏడుస్తూ కూలబడి పోయాను. ఆరోజు నాలో ఏదో పిశాచం ఆవరించింది. లేకపోతే అలా మాట్లాడేదాన్ని కాదు విజయ బాబు! నామాట నమ్మండి!!!

పదినిముషాలు గడిచాయి.

అక్కయ్య జుట్టుపట్టుకుని బరబర యీడ్చుకొచ్చి మొదటిసారిగా చావమో దేశాడు. చావకొట్టేసి, ఎక్కడికో వెళ్ళిపోయాడు.

కాసేపయింతరువాత ఆయన ఎవరో పెద్ద మనుషుల్ని తీసుకొచ్చి అంతా చెప్పాసాగాడు వర్షం. వెలిసిపోయింది. బస్తీలోని వారంతా మావ రండాలో గుమిగూడారు, ఆయన వాళ్ళకి, అంతా చెబుతున్నాడు. అప్పుడే సృహలో కొచ్చిన అక్కయ్య ఆ మాటలన్నీ విన లేకపోయింది. చటుక్కునలేచి దొడ్డితలుపు తెరుచుకుని చీకట్లో కలిసి పోయింది. నేను కెవ్వున కేకపెట్టాను. ఎవరూ రాలేదు. వాళ్ళంతా అప్పటికే జాని రూమువద్ద కెళ్ళారు.

అంతా లోపలికెళ్ళి తలలొంచుకుని తిరిగిరావడం నే కిటికీలోంచిచూచాను. వరండాలోమళ్ళీవాళ్ళు మాట్లాడుకునే మాటలు నాకు స్పష్టంగా వినబడ్డాయి

"ఇన్ని పాపాలు చేశాడు కాబట్టి ఇంత ఘోరమయిన చావు చచ్చాడు"

"అదృష్టవంతుడు.... అనుభవించేవన్నీ అనుభవించి పోయాడు".

"జానీ చచ్చిపోయాడా?" అప్రయత్నంగా నానోటివెంట వెలువడ్డాయా పలుకులు "ఔను. నీకూ వాడితో ఏదన్నా సంబంధం ఉందా?" బావ గర్జన నాచెవులకి వినిపించింది.

నేనలాగే అతని వైపు చూస్తూ నిలబడి పోయాను.

మూడురోజుల తరువాత అక్కయ్య శవం మా యింటికి కాస్త దూరంలో ఉన్న పెద్ద బావిలో తేలింది.

చూశారా విజయ్ బాబు చివరికి వారికథ ఎలా అంతమైందో.

వారిద్దరి ఆత్మకి శాంతి చేకురాలని ఆ భగవంతుని ప్రార్థించండి విజయ్ బాబు అయినా. అంతకుమించి మనం చేయగలిగింది ఏమున్నది?.

నెలవు

మాధురి....

నా రెండుకళ్ళూ రెండు చుక్కల నీటిని ఆ ఉత్తరంపై రాల్చాయి.

నాకళ్ళముందు జానీ, శ్యామల, మాధురి మెదిలారు లీలగా విధికూడా పరిహసించింది నన్నుచూచి అపలీలగా.

చైనా విదేశాంగ మంత్రి పాకిస్తాన్ పర్యటన?

రావల్పిండి, అక్టో 13

చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ ఈ వచ్చే వసంత ఋతువులో పాకిస్తాన్ పర్యటించనున్నట్లు తెలుస్తున్నది.

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో చైనా, పాకిస్తాన్ సరిహద్దుబట్టపంపడంపై సంతకం చేయడానికి గత ఫిబ్రవరిలో పెకింగ్ వెళ్ళినప్పుడు చైనా విదేశాంగ మంత్రిని పాకిస్తాన్ సందర్శించ వలసిందిగా కోరినారు.

పాకిస్తాన్ కుసర్వావస్థలలోనూఅన్ని విధాల సహాయం చేయడానికి చైనా పదేపదే హామీ ఇచ్చినట్లు ఇక్కడి అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది. చైనాప్రధాని చైనాలోనినాయకులు అందరూ ఈహామీ ఇచ్చినట్లు పేర్కొనబడుతున్నది.

క్షయాధిమాసనిర్ణయం

11-10-68 తారీఖున ఆయుర్వేద కళాసందరమున హైదరాబాదు జ్యోతిష్యసభ కార్యకర్త శ్రీ ఎ. శ్రీరామచంద్రమూర్తిగారిచే సమావేశం చేయబడిన పండిత సదస్సునందు శ్రీ వి.టి.వి. రామానుజస్వామివారి అధ్యక్షతన కాశీసభయందు-హైదరాబాదు సభయందు నిర్ణయించిన వ్యాఖ్యానములనుచూచి గత రెండు సంవత్సరముల నుండి ముద్రించబడిన గ్రంథములను సమీక్షచేసి కులక్రమాగతజ్యోతిశ్శాస్త్ర సంప్రదాయజ్ఞులును-గణకచక్రసార్వభౌమ శ్రీ పిడపర్తి సుబ్రహ్మణ్యశాస్త్రిగారికుమారును-విజయనగరమహారాజ సంస్కృత కళాశాల జ్యోతిశ్శాస్త్రాధ్యాయులునగు శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తిశాస్త్రిఇట్లు శాస్త్రసమ్మతమగు నిర్ణయమును జెప్పియున్నారు.

కాశీసభవారు-హైదరాబాదు సభవారుగూడ సర్వసిద్ధాంతముపై యాశయమునకు భిన్నమగు నిర్ణయమును జేసినారు. వేదాంగ జ్యోతిష్యము; సిద్ధాంత గ్రంథములు, కరణ గ్రంథములు అన్నియుగూడ వాస్తవ కథనమునందు తాత్పర్యము కలవనుట నిర్వివాద విషయము. కాలకృతవైషమ్యమువలన వచ్చుభేదములను పరిహరించుట కొరకే ఇన్ని సిద్ధాంతముల యొక్క ఉత్పత్తి, కరణగ్రంథ రచన యావశ్యకమైనదని చెప్పకతప్పదు.

శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తిశాస్త్రి

ఇట్టి సందర్భమున 18 సిద్ధాంతములలో ఒకే సిద్ధాంతమును ప్రమాణమని అంగీకరించినవేదైక దేశప్రామాణ్యము నంగీకరించి సర్వస్వతంత్రులను నిబంధన గ్రంథములను పరిత్యజించిన వారని చెప్పకతప్పదు. గావున సిద్ధాంతములకు ఏకవాక్యతజేసి విమర్శించిన జ్యోతిశ్శాస్త్రము ప్రత్యక్ష ప్రమాణమనియంగీకరించక తప్పదు. అదుకొరకే తంత్రి వార్తికమున జ్యోతిశ్శాస్త్రమునందు ఉపపత్తికి - ఉపలబ్ధికే ప్రామాణమని స్పష్టీకరించబడినది.

అట్టి సిద్ధాంతములయందు మధ్యమాధ్యాయము స్పష్టాధ్యాయము త్రిప్రశ్న గోళాధ్యాయి చంద్రగ్రహణ, సూర్యగ్రహణ; శృంగోన్నతి; మొదలగు అధ్యాయములుండుట విద్వజ్జన విదితము. స్పష్టాధ్యాయి, త్రిప్రశ్నాధ్యాయ గ్రహణాధ్యాయాదుల యొక్క ఉపపత్తికి ఆధారభూతమైనది గోళాధ్యాయము.

యిట్టి సిద్ధాంతముల నాధారము జేసికొని స్పష్టాధ్యాయమునందు జెప్పబడిన గ్రహస్ఫుటీకరణము గోళకేంద్రమునకు చేయబడిన యట్లు స్పష్టము. దీనినే అనుసరించి చేయు పంచాంగమునకు సిద్ధాంత పంచాంగమని సర్వజ్ఞత విదితము. దీని నాధారము చేసుకొని ఆతః;దృక్కర్మ అయనదృక్కర్మ చరము; తిథినయనతి, మొదలగు వాటి చేగోళోపరి భాగమున గణితమునకే దృగ్గణితమని సర్వ సిద్ధాంతములయందు వ్యవహరించబడినట్లు జ్యోతిశ్శాస్త్ర సంప్రదాయజ్ఞులందరకు తెలిసిన విషయమే. దీని ననుసరించియే నిబంధన కర్తలు ధర్మశాస్త్రములలో దృగ్గణిత గ్రాహ్యతా గ్రాహ్యతలను నిర్ణయించిరి.

అట్టి వాటియందు వీరు కర్మ పురస్సరముగా వ్యవస్థ చేయుట కడుశోచనీయము. అనగా భూగర్భమున వాస్తవికమగు రవిచంద్రులబట్టి తిథ్యాదికమును గ్రహించి అట్టి తిథ్యాదికమునందు హవ్య కవ్యాదుల నాచరించవలెననియు; లింబన, నతి; మొదలగు సంస్కారములజేసిన రవిచంద్రులబట్టి చేసిన తిథులయందు వైదిక కర్మల నాచరించ గూడదనియు సర్వసిద్ధాంత గ్రంథములయొక్క సర్వధర్మ నిబంధన గ్రంథములయొక్క యాశయ నిస్పష్టము.

సిద్ధాంతములయందు జెప్పబడినయట్లు సూక్ష్మమగు మందఫలమును గ్రహించి అట్టిరవిచంద్రులవలన తిథ్యాదికమును గ్రహించవలెను.

వరాహ మిహిరుడు హోరాశాస్త్రమున ఖలభాగములను అన్యదేశముల నుండి గ్రహించినట్లు మందఫలము స్థూలమైన సూక్ష్మమగు మందఫలమును యితరత్రా గ్రహించుట దోషము కానేరదు. శ్రీ తాతా సుబ్బరాయశాస్త్రి మొదలగు విద్వాంసులు యిదివరకే యీ విషయమును సిద్ధాంతీకరించియున్నట్లు స్పష్టము. సర్వసిద్ధాంతములు భూగర్భమునందే తాత్పర్యము కలవనుట నిర్వివాదాంశము.

కాశీ సభవారు కాని-హైదరాబాద్ సభవారుగాని సిద్ధాంత దృగ్గణితములకు భేదమును తెలియనివారై నిర్ణయించిన నిర్ణయమునుజూడగా కొంత కాలము జ్యోతిశ్శాస్త్రము నభ్యసించి; పంచాంగ రచనచేసి; ధర్మశాస్త్ర విమర్శచేసి యిట్టి నిర్ణయమునకు సిద్ధపడిన ధర్మబద్ధముగ నుండెడిది. యిందుకు కాశీ సభవారు "ప్రత్యక్షం జ్యోతిషం శాస్త్రం" అనునపుడు వారిచ్చిన ఆ పత్రిని చూడుడు.

జ్యోతిశ్శాస్త్రమునందు ప్రత్యక్షమనుచున్నారుగదా! ఆదివారమున సూర్యుడు దేవతగదా? అక్కడి ప్రత్యక్షమేమియని ఆ పత్రిని జూపించిరి. ఇది న్యాయమా? "ఉదితే జుహోతి అను దితేజుహోతి" మొదలగునవి యుండిగా యిట్లు వారపవ్యాఖ్యానమునుచేసి వారి యిష్టమువచ్చినట్లు నిర్ణయించుట తగనిపని.

యిక హైదరాబాదు సభవారేమి నిర్ణయించిరో వారికే తెలియదు. నవరాత్రికము అక్టోబరులోను, విజయదశమి పుత్సవాదులు సెప్టెంబరులోను మొదలగు నిర్ణయములుజూచిన తమకు తెలియని యీ విషయమున మిక్కిలి సాహసము జేసిరి. కావున జ్యోతిశ్శాస్త్ర ప్రమాణముల ననుసంధించి నిర్ణయము చేయగా యీ సంవత్సరమున కార్తీకమే అధికమగును; నిజకార్తీక మార్గశీర్షయుగళీ భూతక్షయమాసము కోధి సంవత్సరమున చైత్రము అధిమాసము అని స్పష్టము.

సూర్య సిద్ధాంత వ్యాఖ్యాత యల్లయాచార్యుడు వసిష్ట సిద్ధాంతమును; పటిశ్వర సిద్ధాంతమును అనుసరించి చెప్పిన చాంద్ర విధానమే శాస్త్రీయమైనది. కాలమాధవుడు యిట్టి సందర్భమున చెప్పిన విధమును యిచట సమాన వాక్యములు కలవా అందు కనియే తిథియనగా ద్వాదశ భాగాత్మకమగు రవిచంద్రాంతరాళమని నిబంధన గ్రంథములయొక్క యాశయము.

కావున గణితానీత తిథ్యాదుల బట్టియే ధర్మశాస్త్ర నిబంధనముల ననుసరించి కరణ గ్రంథముల నమసరించి సిద్ధాంత గ్రంథముల ననుసరించి కార్తీకమే యధికము; నిజకార్తీక మార్గశీర్షయుగళీ భూతక్షయము. క్రోధి సంవత్సరమున చైత్రము అధిమాసమైనది.

మేము యిదివరలో సంసర్ప మాసమునందు; నిజమాసమునందు గూడ కలిపి పదునెమిది శబ్దములువచ్చునో నిజమాసమునందు మాసికమును పెట్ట సక్కరలేదని వ్రాసినాము. గాని ధర్మశాస్త్రములను తిరిగి విమర్శించగా సంసర్ప మాసికమును; నిజమాసికమును గూడ ఒకే సంఖ్యతో పెట్టుమని శాస్త్రముల యాశయము గావునసంసర్ప మాసికమును ఏ సంఖ్యతో పెట్టినారో ఆ సంఖ్యతోనే నిజమాసికమును గూడ పెట్టిన పదునాల్గు మాసికములను దోసముకాదు అని సర్వ ధర్మ గ్రంథ సమ్మతము

క్షయమాసమునందు రెండు మాసికములను నిస్స దేహముగా పెట్టవలెను. ఎపుడెపుడపకర్ష చేయవలసినదీ మా ఆంధ్ర పత్రిక పంచాంగమునందు చూచి గ్రహించ గోరుచున్నాను.

గమనిక

(ఈ దసరా దీపావళి నిర్ణయాలకు సంబంధించిన జ్యోతిషక మీమాంసను ఇంతటితో ముగిస్తున్నాం.

మా పత్రిక 30-9-68 నాటి సంచికలో లేఖావళి శీర్షిక క్రింద వెల్వడిన కృష్ణాచార్య వర్తేడ్కర్‌గారి లేఖ శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తికి ఉద్దేశించినదిగా పాఠకులు సవరించి చదువుకొన గోరుతున్నాము— సం॥)

తెలంగాణాలో భూదాన భూముల పంపిణీ

హైదరాబాద్, అక్టో 13

ఆచార్య వినోబాజీ పదయాత్ర సందర్భములో ఇవ్వబడిన భూములను పంచే కార్యక్రమము సెప్టెంబరు మాసములో గద్వాల: ఆలంపురము, ఆత్మకూరు మరియుకొల్లాపురముతాలుకాలలో జరిగినది.

గద్వాల తాలుకాలో శ్రీ విజయ మోహన్ రెడ్డి ఇచ్చిన (160) యకరముల భూమిని గ్రామం పంచాయతీ కార్యాలయం నందుపంచడముజరిగినది గద్వాల డిప్యూటీ కలెక్టరు శ్రీనారాయణ యీ పంపకములో ఉండి భూదాన తత్వము యొక్క ప్రాశస్త్యాన్ని ప్రజలకు తెలిపిరి.

ఇదేవిధముగా ఆలంపురం తాలుకా మారమునగాల, కంచుపాడు గ్రామాలలో శ్రీ వెంకటరెడ్డి ఇచ్చిన భూములు పంపకము జరిగినవి.

చండూరు గ్రామం నందుగల భూమి పంపకములో తగాదయేర్పడినందున క్షేత్రము మీదికివెళ్ళి భూములను చూడటము తటస్థించినది.

ఇచ్చుటగల (27) ఎకరములభూమి తుంగభద్ర తాలువ క్రింద మాగాణిగా మారుచున్నది. ఇందువల్ల మారుమునగాల మరియు చండూరు గ్రామములందు గల భూమిలేని హరిజన కుటుంబాల పట్టిక సిద్ధము చేసి పరిష్కారం చేయుటకు స్థానికులు నిర్ణయించిరి.

ఆత్మకూరు

ఆత్మకూరు తాలుకాలో శ్రీమతి భాగ్యలక్ష్మమ్మ (500) ఎకరముల భూదానముగానిచ్చిరి. వారి కుమారులు, స్థానిక శాసన సభ్యులను రాజీనామా నివ్వమని కోరగా వారు ఈ నెలలో ఇచ్చుటకు సమ్మతించిరి. భూములు వీదల చిన్న సేద్యకాండ స్వాధీనములో నున్నవని, వారికే ఇవ్వమని కోరిరి.

ఉంద్యాల

ఉంద్యాల గ్రామమునందు శ్రీ సీతారాంగౌడు మొదలగువారు ఇచ్చిన భూముల పంపకము బీదకుటుంబాలలో జరిగినది. స్థానిక బి.డి.ఓ శ్రీ గోపాల్ రావు ఎడ్వోకేటు ఈ కార్యక్రమములో నుండిరి.

